

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నెల్లూరు : మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో గురువారం మున్సిపల్ శాఖా మంత్రి పి నారాయణ ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ నాయకులు మంత్రిని కలిసి తమ సమస్యల పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు. పెండింగ్‌లో ఉన్న భవన నిర్మాణ కార్మికులకు సంబంధించి నిధిని రిలీజ్ చేయాలని కోరారు. 900 మంది భవన నిర్మాణ కార్మికులు ప్రమాదాల భారిన పడ్డారని, వారికి ఎటువంటి నష్ట పరిహారం ప్రభుత్వం నుంచి అందలేదని తెలిపారు .వెంటనే భవన నిర్మాణ కార్మికులను ఆదుకునేందుకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. మంత్రిని కలిసినవారిలో భవన నిర్మాణ సంఘం జిల్లా కార్యదర్శి అల్లాడి గోపాల్, జిల్లా అధ్యక్షుడుచాంద్ బాషా, నాయకులు ఆర్ శ్రీనివాసులు సంపూర్ణమ్మ, వి నారాయణ దాసిసుమేష్ ఉన్నారు.

మంత్రి నారాయణకు వినతిపత్రం అందజేస్తున్న భవన నిర్మాణ కార్మిక సంఘం నేతలు

పింఛన్ల పంపిణీ జాతర

-3.11 లక్షల మందికి రూ.131.65 కోట్లు
-ఉదయం 6 నుంచి ఇంటి వద్దకే సిబ్బంది
-మంత్రులు, ఎంఎల్‌ఎలతోపాటు కూటమి నేతలు

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ పంపిణీని జాతరగా సాగింది. జిల్లాలోని ప్రతి లబ్ధిదారునీ ఇంటికి నేరుగా ఉదయం 6 గంటల నుంచే పంపిణీ చేశారు. ఇందులో కోసం సచివాలయ సిబ్బంది, ఇతర శాఖల సిబ్బంది, అంగన్‌వాడీలు సుమారు 8వేల మందిని వినియోగించారు. మంత్రులు ఎంఎల్‌ఎల కూటమి నేతలు పాల్గొన్నారు. గత నెలలో జిల్లా వ్యాపితంగా 3,19,961 మంది పింఛన్ దారులకు రూ.218 కోట్లు 78 లక్షలు పంపిణీ చేశారు. ఈ నెలలో జిల్లా వ్యాపితంగా 3.11 లక్షల పింఛన్‌దారులకు రూ.131.65 లక్షలు పంపిణీ చేయాల్సి ఉండగా, 98 శాతం పూర్తి చేశారు. మంత్రి నారాయణ, కలెక్టర్, ఎంఎల్‌ఎలు సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. గత ప్రభుత్వంలో ప్రతి నెలా రూ.95 కోట్లు మాత్రమే పంపిణీ చేశారు. దీనిని కూటమి నేతలు ఉత్సాహంగా నిర్వహించారు. జిల్లా వ్యాపితంగా 3.01 లక్షల మందికి రూ. 131.25 కోట్లు పంపిణీ చేశామని డిఆర్‌డిఎ పీడీ సాంబశివారెడ్డి తెలిపారు.

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నూతన రాష్ట్ర ప్రభుత్వ రెండో నెలలో ఎన్‌టిఆర్ పింఛన్ పండుగకు ఏర్పాట్లు పూర్తి చేశారు. గత నెలలో రూ.218 కోట్లు బ్యాంకుల నుంచి డ్రా చేసి, ఆయా కేంద్రాలకు అందజేశారు. ఈనెలలో జిల్లా వ్యాపితంగా 3.11 లక్షల మందికి రూ.131.65 లక్షలు పింఛన్లు పంపిణీ చేయాల్సి ఉండగా గురువారం సాయంత్రం జిల్లా వ్యాపితంగా 3.01 లక్షల మందికి రూ.131.25 కోట్లు పంపిణీ చేశారు. మంత్రులు పి,. నారాయణ, కలెక్టర్ అనంద్, కమిషనర్ సూర్య తేజ , ఎంఎల్‌ఎలు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కురుగొండ్ల రామకృష్ణ, తదితరులు ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. ఉదయం 6 గంటలకే ప్రతి ఒక్క లబ్ధిదారుని ఇంటి వద్దకు సిబ్బంది వెళ్లి ఇచ్చారు. ఆధార్ బయోమెట్రిక్ ఆధారంగా నగదు అందజేస్తారు. సచివాలయ సిబ్బంది 6500 మంది, వివిధ శాఖల నుంచి 1500 మందిని తీసుకున్నారు. జూనియర్ అసిస్టెంట్, రికార్డు అసిస్టెంట్స్, సీనియర్ విఆర్‌ఎలు, 100 మంది అంగన్ వాడీ వర్కర్లను దీని కోసం ఉపయోగిస్తున్నారు. ఒక్కో వ్యక్తి 50 మంది లబ్ధిదారులను కేటాయించారు. సిబ్బందితోపాటు మంత్రులు, ఎంపి, ఎంఎల్‌ఎలు కూడా ఆయా నియోజకవర్గాల్లో పాల్గొననున్నారు. అన్ని ప్రాంతాల్లో టిడిపి, జనసేన, బిజెపి నేతలు ఇంటింటికి వెళ్లి తమ ప్రభుత్వం ఇస్తుందనే విషయం చెప్పేలా చూస్తున్నారు. దీనిని తమ పార్టీ మైలేజ్‌కు ఉపయోగించుకోవాలని చూస్తున్నారు.

నెల్లూరులో పింఛన్లు పంపిణీ చేస్తున్న మంత్రి పొంగూరు నారాయణ

రూ.3.11 లక్షల మంది, రూ .131 కోట్లు..!

జిల్లా వ్యాపితంగా 3,11,540 మంది పింఛన్‌దారులకు రూ.131. 65 కోట్లు పంపిణీ చేయాల్సి ఉంది. 42 మండలాల పరిధిలో ఇందులో వృద్ధులు 1,73,064 మంది, వితంతువులు 74,547 , వికలాంగులు 33,489 , ఒంటరి మహిళలు 11,133, మత్స్యకారులు 5023 చేనేత 3246, డప్పు కళాకారులు 3512, సైనిక్ వెల్ఫేర్ పింఛన్ కళాకారులు, సాంప్రదాయ కళాకారులు ; వీరందరికి రూ.4వేలు అందజేశారు. వికలాంగులు, లెప్రసీ వారికి రూ.6 వేలకు అందజేశారు. అనారోగ్యంతో కుర్చీకే పరిమితమైన వారికి, ప్రమాదంలో దెబ్బతిని మంచంపట్టిన వారికి గతంలో రూ.5 వేలు ఇస్తుండగా, దానిని రూ.15 వేలకు పెంచి అందజేశారు. కిడ్నీ, లివర్, గుండె మార్పిడితో పాటు మరో మూడు రకాల వ్యాధి గ్రస్తులకు గతంలో రూ. 5 వేలు ఇస్తుండగా, దానిని రూ.10 వేలకు పెంచారు. డయాలసిస్, ప్రభుత్వ, ప్రయివేటు చోట చేయించుకునే వారికి, తలసీమల రోగులకు గతంలో రూ.10 వేలు ఇస్తుండగా దానిని అలాగే కొనసాగించి అందజేశారు.



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

పేదలకు నాణ్యమైన సరుకులు

ప్రజాశక్తి - నెల్లూరు సిటీ : ప్రభుత్వం ప్రజల కోసమే పనిచేస్తుందని రైతు బజార్లు, పెద్ద సంస్థాగత రిటైల్ దుకాణాలలో సరసమైన ధరల్లోనే నాణ్యమైన సరుకులను ప్రభుత్వం విక్రయిస్తుందని మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. నెల్లూరు కార్పొరేషన్ కార్యాలయంలో పౌర సరఫరా శాఖాధికారి వెంకటరమణ ఆధ్వర్యంలో కమిషనర్ సూర్యతేజతో కలిసి గురువారం ఆయన సరసమైన ధరల్లో నాణ్యమైన సరుకులు అనే వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. రూ. 150లకి కందిపప్పు, స్టీమ్ బియ్యం 48లకి, పచ్చి బియ్యం 47 చొప్పున ప్రజలకి విక్రయిస్తున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నెల్లూరు : రైతు బజార్ల ద్వారా నాణ్యమైన బియ్యం, కందిపప్పులను బహిరంగ మార్కెట్ కంటే తక్కువ ధరకు వినియోగదారులకు అందిస్తున్నట్లు ఇన్‌ఛార్జి జాయింట్ కలెక్టర్ ఎం సూర్య తేజ తెలిపారు.గురువారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో మరింత మెరుగైన ప్రజా పంపిణీ వ్యవస్థ కోసం సంబంధిత వాటాదారులతో సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం అమల్లో ఉన్న ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో సంబంధిత అధికారులు, రైస్, దాల్ మిల్లర్ అసోసియేషన్, రేషన్ డీలర్ అసోసియేషన్, అధీకత స్టాకిస్ట్ ల అభిప్రాయా లను సేకరించారు.కందుకూరు సబ్ కలెక్టర్ విద్యాధరి, ఆర్‌డిఒలు మలోల, శీనా నాయక్, మధులత, డి ఎస్ ఓ వెంకట రమణ, సివిల్ సప్లయస్ డి యం నరసింహారావు పాల్గొన్నారు.

కార్పొరేషన్‌లో నిత్యం స్పెషల్ డ్రైవ్..!

పురపాలక శాఖా మంత్రి నారాయణ - ఎంఎల్‌ఎ శ్రీధర్‌రెడ్డితో కలిసి అర్జీలు స్వీకరణ

ప్రజాశక్తి నెల్లూరు సిటీ

నెల్లూరు కార్పొరేషన్‌లో... నిత్యం టౌన్ ప్లానింగ్ స్పెషల్ డ్రైవ్‌ని నిర్వహిస్తామని ఈ డ్రైవ్‌లో అన్ని అనుమతులు ఉండి జాప్యం చేస్తున్న పనులను సత్వమే పరిష్కరిస్తామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివద్ధి శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలో పెండింగ్ భవన నిర్మాణాల దరఖాస్తులపై గురువారం స్పెషల్ డ్రైవ్ జరిగింది. ఈ కార్యక్రమంలో రూరల్ ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కార్పొరేషన్ కమిషనర్ సూర్యతేజలతో కలిసి ఆయన పాల్గొన్నారు. ముందుగా మంత్రి నారాయణకి కార్పొరేషన్ అధికారులు, టిడిపి నేతలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ...భవన నిర్మాణాలకు సంబంధించి పెండింగ్లో ఉన్న దరఖాస్తులపై అర్జీలు స్వీకరించారు. పలు సమస్యలను టీడీపీ నాయకులు మంత్రి దష్టికి తీసువచ్చారు. ప్రతీ అర్జీని క్షుణంగాపరిశీలించి...త్వరతగతిన పరిష్కరించి న్యాయం చేయాలని ఆయన అధికారుల్ని ఆదేశించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో టౌన్ ప్లానింగ్‌లో అనేక ఆరోపణలు వచ్చాయని ఎంతో మంది తనకు ఫిర్యాదులు చేశారని అందుకోసమే టౌన్ ప్లానింగ్ స్పెషల్ డ్రైవ్‌ని నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా టౌన్ ప్లానింగ్ లో భవన నిర్మాణాల అనుమతులను సులభతరం చేసేలా చర్యలు మొదలుపెట్టామన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో టీడీఆర్ వ్యవహారంలో అనేక అవకతవకలు జరిగాయన్నారు. టీడీఆర్ అవకతవకలపై ముఖ్యమంత్రితో చర్చించి నిర్ణయం తీసుకుంటా మన్నారు. కక్ష సాధింపుతో కాకుండా ఎవరైతే తప్పు చేశారో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కార్పొరేషన్ లో సంతకాల ఫోర్జరీ విషయాన్ని రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి తన దృష్టికి తీసుకొచ్చాన్నారు. ఈ ఈ విషయంలో ఎవరిని వదిలే ప్రసక్తే లేదని ఎంతటి వారికైనా చర్యలు తప్పవని హెచ్చరించారు.

అర్జీలు స్వీకరిస్తున్న మంత్రి, ఎంఎల్‌ఎ

వర్ల రామయ్యకు జన్మదిన శుభాకాంక్షలు

ప్రజాశక్తి-కందుకూరు :టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య పుట్టినరోజు సందర్భంగా విజయవాడ నగరంలోని విద్యాధరపురంలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆయన్ను సత్కరించి శుభాకాంక్షలు తెలిపినట్లు నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే తెలిపారు. రామయ్యకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో బిజెపి ఎస్సీ మోర్చా ప్రకాశం జిల్లా అధ్యక్షులు పెరికే లక్ష్మణ్ , కందుకూరు నియోజకవర్గం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గోచిపాతల ప్రసాదు , ఎస్సీ సెల్ కార్యదర్శులు దువ్వూరి రమేష్ చంద్ర , గౌడపేరు ప్రసాద్ రావు , కసుకుర్తి నవరత్నం , గౌడపేరు అనిల్ , ఉలవపాడు మండలం తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి గడ్డం నవీన్ , ఆలూరి ఆనందరావు, కట్టా శ్రీనివాసులు , ఐనంపూడి కోటేశ్వరరావు ఉన్నారు.

తల్లిపాల వారోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి - లింగసముద్రం : లింగసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆగస్టు 1వ తేదీ నుంచి 7 వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలు జరగనున్నాయి. మొదటి ఆరు నెలల వరకు మీ శిశువుకు చనుబాలె ఆహారంగా ఇవ్వాలి. ఆరు నెలల నుండి తల్లిపాలతో గురువారం ప్రారంభమైన ఈ కార్యక్రమాల్లో ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. పెదపవని 1,2 వ సచివాలయం, ముత్యాల పాడు సచివాలయ పరిధిలోని చైతన్య ,పరిమళ, ఖాదర్ వళి మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు, అంకమ్మ ,కృష్ణవేణి, శోభారాణి, జోగేశ్వరరావు ఆరోగ్య కార్యకర్తలు ఆ మూడు సచివాలయాలకు సంబంధించిన ఆశా కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

పెద్దపవనిలో..

కందుకూరు :పట్టణం 20వ వార్డు యానాది కాలనీ లోని అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం తల్లిపాల వారోత్సవాలు జరిగాయి. కార్యక్రమంలో సూపర్వైజర్ లక్ష్మీదేవి ,అంగన్వాడి కార్యకర్తలు బి పద్మావతి, బి నిర్మల, వై రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఫోర్జరీ కేసులో నిందితులను అరెస్టు చేయాలి : సిపిఐ

ప్రజాశక్తి - నెల్లూరు :రాష్ట్రవ్యాప్తంగా సంచలనం కలిగించిన కమిషనర్ సంతకాన్ని ఫోర్జరీ చేసిన నిందితులను అరెస్టు చేయాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం నగరంలో మున్సిపల్ శాఖ మంత్రి పి నారాయణను సిపిఐ నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు. సిపిఐ నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్ మాట్లాడారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు షానవాజ్, ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షులు అజీజ్ అహ్మద్, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ మున్నా, షాకీర్, మస్తాన్ బాబు, గౌస్, వెంకటేశ్వర్లు, బాబు, మస్తాన్ ఉన్నారు.

96 శాతం పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి - లింగసముద్రం : మండలంలో అన్ని గ్రామాల్లో పింఛన్‌దారులకు గురువారం ఉదయం 6 గంటల నుంచి ఇంటింటికి వెళ్లి పెన్షన్ అందజేసినట్లు మండల టిడిపి అధ్యక్షులు వేముల గోపాలరావు చెప్పారు. వాలంటరీ వ్యవస్థ ఉంటేనే ఇంటింటికి పెన్షన్ ఇచ్చే అవకాశం ఉంటుందని ప్రచారం చేస్తున్న వారికి సచివాలయం,ఇతర శాఖల సిబ్బంది సుమారు 96శాతం పెన్షన్ పంపిణీ పూర్తి చేసి నిరూపించారని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చెప్పిన విధంగా ఒకటో తేదీనే అందరికీ పెన్షన్ అందించాలని చెప్పడం ఆయన ఆదేశాల మేరకుఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు అధికారులతో చర్చించి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పెన్షన్ పంపిణీ విజయవంతంగా పూర్తిచేసేలా పర్యవేక్షించినట్లు తెలిపారు.

వేముల గోపాల్‌రావు, టిడిపి మండల అధ్యక్షులు

ప్రజల మనిషి 'నూతలపాటి' కన్నుమూత

సిపిఎం నాయుకుల నివాళి

ప్రజాశక్తి-గుడ్లూరు : ప్రజల మనిషి సిపిఎం సీనియర్ నాయకులు గుడ్లూరు మండలం చేవూరు మాజీ సర్పంచ్ నూతలపాటి వెంకట నరసింహ (87) గురువారం వేకువ జామున మృతిచెందారు. సమాచారం తెలుసుకున్న రాష్ట్ర సిపిఎం నాయకులు మిరియం వెంకటేశ్వర్లు ,సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు సుబ్బరావమ్మ, ప్రకాశం, నెల్లూరు జిల్లాల సిపిఎం నాయకులు జాలా అంజయ్య ,సీనియర్ సిపిఎం నాయకులు ముప్పరాజు కోటయ్య ,కావలి పట్టణ సిపిఎం నాయకులు పసుపులేటి పెంచలయ్య ,గుడ్లూరు మండలం సిపిఎం కన్వీనర్ గంటనపల్లి వెంకటేశ్వర్లు, ఉలవపాడు మండలం సిపిఎం కన్వీనర్ జిపివి కుమార్, గుడ్లూరు సిపిఎం నాయకులు మద్దిశెట్టి జాలయ్య ,సిపిఎం కార్యదర్శిలు కొట్టే వెంకయ్య, జి స్టాలిన్, మహిళా సంఘం నాయకురాలు ఎస్ విజయలక్ష్మి, కొమరగిరి అంజయ్య ,దామ కృష్ణయ్య , రామాల శివరామిరెడ్డి ,ఎస్‌కె మున్వర్ సుల్తానా, ఎస్‌ఎ గౌస్ , కంకణాల ఆంజనేయులు, చేవూరు గ్రామ సిపిఎం నాయకులు ఇరువురి బ్రహ్మయ్య, ధన్నాసి పిచ్చయ్య కె పెద్ద మాల కొండయ్య తదితరులు చేవూరు గ్రామానికి చేరుకొని నూతలపాటి వెంకట నరసింహం భౌతికఖాయానికి సిపిఎం జెండా కప్పి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం జరిగిన అంతిమయాత్రలో పాల్గొని విప్లవ జోహార్లు పలికారు.

సిపిఎం నాయకులు నూతలపాటి నరసింహం పేదల కోసం అహర్నిశలు పనిచేశారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులురాలు కె సుబ్బరావమ్మ, చేవూరు సర్పంచి శెట్టిపల్లి వెంకటేశ్వర్లు కొనియాడారు

సిపిఎం సీనియర్ నేత నూతలపాటి వెంకట నరసింహం భౌతికకాయానికి నివాళి అర్పిస్తున్న సిపిఎం నాయకులు, ఇన్‌సెట్లో వెంకట నరసింహం

నూతలపాటి వెంకట నరసింహం (ఫైల్)

పోరాట యోధుడు 'నూతలపాటి'

ప్రజా పోరాటాల యోధుడు నూతలపాటి వెంకటనరసింహం అని సిపిఎం నాయకులు పేర్కొన్నారు. మండలంలోని చేవూరు గ్రామంలో సిపిఎం సీనియర్ నాయకులు నూతలపాటి నరసింహారావు మృతిచెందారు. ఆయన భౌతిక కాయాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, ఎం మోహన్ రావు, సిపిఎం నాయకులు పి. శ్రీరాములు, టి.దయాకర్, టి మాల్యాద్రి ,పెంచలయ్య, తదితరులు, జిల్లా కమిటీ తరపున సంతాపం తెలియజేసి వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. వెంకట నరసింహంకు నివాళి అర్పిం చినవారిలో గుడ్లూరు, ఉలవపాడు, కావలి, జలదంకి మండలాల పార్టీ కార్యదర్శులు జీ.వి, జీవీబీ కుమార్, తాళ్లూరు. మాల్యాద్రి పసుపులేటి పెంచల య్య తోపాటు నూతలపాటి నరసింహం తమ్ముళు కృష్ణమూర్తి(హైకోర్టు అడ్వకేట్)నూతలపాటి వెంకటేశ్వర్లు, గుడ్లూరుశాఖ కార్యదర్శి మద్దిశెట్టి జాలయ్య,సిపిఎం చేవూరు కార్యదర్శి ఇరువురి బ్రహ్మయ్య, సిఐటియు గుడ్లూరు మండల కార్యదర్శి కొట్టే వెంకయ్య, రైతు సంఘం నెల్లూరు జిల్లా అధ్యక్షులు పులిగండ్ల శ్రీరాములు, ఐద్వా గుడ్లూరు మండల కార్యదర్శి ఎస్. విజయమ్మ, రైతు సంఘం గుడ్లూరు మండల సీనియర్ నాయకులు రామాల శివరామిరెడ్డి, ప్రజానాట్యమండలి నాయకులు పాలకుర్తి నాగేశ్వరరావు,చేవూరు గ్రామ సిపిఎం సభ్యులు పిచ్చయ్య, రాజగోపాల్, కే మాలకొండయ్య, ఉన్నారు.

'నూతలపాటి'కి ప్రముఖుల సంతాపం

సిపిఎం సీనియర్ నాయకులు నూతలపాటి వెంకట నరసింహం గురువారం తెలవారు జామున చేవూరులోని ఆయన స్వగహంలో మతి చెందారు. ఆయన చేవూరు సర్పంచ్ గా,మండల ,నియోజకవర్గ, జిల్లా రాష్ట్ర స్థాయిలలో స్థాయిలలో సిపిఎంలో పలు బాధ్యతలు నిర్వహించారు. ఆయన మతి పట్ల ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు, మాజీ శాసనసభ్యులు దివి శివారం, పోతుల రామారావు సంతాపం తెలిపారు. నూతలపాటి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అవయవ దానం కోసం నూతలపాటి వెంకట నరసింహం భౌతికఖాయాన్ని ఒంగోలులోని రిమ్స్ వైద్యశాలకు తరలించారు.

నూతలపాటి వెంకట నరసింహం భౌతికకాయానికి నివాళి అర్పిస్తున్న సిపిఎం నాయకులు

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి 'విఎస్‌ఆర్' సంతాపం

కామ్రేడ్ వెంకట నరసింహం చేవూరు గ్రామంలో పేదలందరికీ తలలో నాలుకలా నిలబడి వారి అభిమానాన్ని చాటుకున్న మంచి నాయకుడు.. వారి కోసం త్యాగాలు చేశారు అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు కొనియాడారు. వెంకట నరసింహం మృతిపై గురువారం పార్టీ రాష్ట్ర కమిటీ తరపున ఓ ప్రకటనలో తన ప్రగాఢ సంతాపం తెలియజేశారు. కందుకూరు డివిజన్లో బలమైన నాయకుడిని, మంచి కమ్యూనిస్టుని కోల్పోయామన్నారు. మీ చిన్నన్న, ఇంకా తదితర కుటుంబ సభ్యులు అందరికీ నా సానుభూతి తెలియజేస్తున్నా. తాను అమెరికా నుంచి తిరిగి వచ్చాక కలుస్తాను. ప్రత్యక్షంగా పాల్గొనలేక పోతున్నందుకు విచారిస్తున్నానని, అన్యధా భావించొద్దని పేర్కొన్నారు.

నేడు మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి రాక

రామాయపట్నం పోర్టు సందర్శన

ప్రజాశక్తి-కందుకూరు : రాష్ట్ర రహదారులు, భవనములు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బిసి జనార్దన్‌రెడ్డి శుక్రవారం రామాయపట్నం పోర్టును సందర్శించనున్నారు. ఈనెల 2న ఉదయం 11.30 గంటలకు మంత్రితో పాటు ఆ శాఖ కార్యదర్శి ఎస్ సురేష్‌కుమార్, మారిటైం బోర్డు సిఇవో సివి ప్రవీణ ఆదిత్య, కలెక్టర్ ఆనంద్, ఇతర అధికారులతో కలిసి రామాయపట్నం పోర్టులో జరుగుతున్న అభివద్ధి పనులను మంత్రి పరిశీలిస్తారు. మధ్యాహ్నం 2 గంటలకు రామాయపట్నం పోర్టు నుంచి బయలుదేరి 2.45 గంటలకు జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ చేరుకుని ఫిషింగ్ హార్బర్‌లో జరుగుతున్న పనులను పరిశీలిస్తారు.

'ప్రకాశం'కు ప్రశంసలు

ప్రజాశక్తి-కందుకూరు : ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీకి మరో అపూర్వ గౌరవం దక్కింది .కెరీర్ 360 జాతీయ మ్యాగజైన్ నిర్వహించిన ఒక సర్వేలో కాలేజీకి ఎఎఎ+ గ్రేడ్ కు అర్హత సాధించినట్లు ఎడిటర్ పి.మహేశ్వర్ గురువారం ఒక లేఖ ద్వారా వెల్లడించారు. విద్యార్థుల చేరిక, ఫలితాలు, పరిశోధనావకాశాలు, ఎంప్లాయిమెంట్, ప్రాథమిక వనరులు, సీనియర్ ఫ్యాకల్టీ తదితర పరిశీలనలతో ఈ గ్రేడ్ ను ఇచ్చినట్లు ఆయన ఆ లేఖలో వివరించారు. ఈ మేరకు మ్యాగ్జైన్ సంపాదకవర్గం ప్రశంసా పత్రాన్ని కూడా అందజేసిందని రామయ్య చెప్పారు. 2022 నుండి ఇప్పటివరకు డిగ్రీ తీసుకుంటున్న ప్రతి విద్యార్థికి ఉద్యోగ పత్రం అందేలా చేసిన ప్రణాళికలు విజయవంతమవుతున్నామని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య పేర్కొన్నారు.

శాంతిభద్రతలపై చర్చ

ప్రజాశక్తి -నెల్లూరు :కోవూరు ఎంఎల్‌ఎ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఎస్‌పి కృష్ణకాంత్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం పొదలకూరు రోడ్డులోని క్యాంప్ కార్యాల యంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. కోవూరు నియోజకవర్గంలో శాంతి భద్రతల పరిరక్షణ, ప్రముఖ పర్యాటక కేంద్రమైన మైపాడు బీచ్ వద్ద సెలవు దినాల్లో అదనపు భద్రతపై చర్చించారు. కోవూరు నియోజకవర్గ పరిధిలో రాత్రి వేళల్లో గస్తీ పెంచాలని కోరారు. టిడిపి నాయకులు దువ్వూరు కల్యాణ్‌రెడ్డి, కోడూరు కమలాకర్‌రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, జెట్టి రాజగోపాల్ రెడ్డి, మదన్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి ఉన్నారు.

ఫిట్‌నెస్ లేని బస్సులను సీజ్ చేయాలి : ఎస్‌ఎఫ్‌ఐ

కందుకూరు : కందుకూరు పట్టణంలోని కొన్ని ప్రయివేటు, కార్పొరేట్ కళాశాలలు విద్యార్థులను అధిక సంఖ్యలో ఫిట్నెస్ లేని బస్సులెక్కించి నడుపుతున్నారని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి మెండా శ్రీ హర్ష ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత అధికారులు స్పందించి ఫిట్‌నెస్‌లేని బస్సులను సీజ్ చేసి వాటిని నడుపు తున్నవారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

ముమ్మరంగా పింఛన్లు పంపిణీ

తోటపల్ల గూడూరులో..

నెల్లూరు : రాష్ట్రంలో పారిశ్రామికాభివద్ధి జరిగితేనే ప్రజల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడతాయని రాష్ట్ర పురపాలక, పట్టణాభివద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు.గురువారం నగరంలోని పొర్లు కట్ట ప్రాంతంలో ఎన్‌టిఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి నారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సామాజిక పెన్షన్ను నెలకు నాలుగు వేల చొప్పున అందిస్తున్నామన్నారు. పేద ప్రజల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడాలంటే సంక్షేమంతో పాటు రాష్ట్రాన్ని అభివద్ధి చేస్తేనే సాధ్యమవుతుందన్నారు. ఇన్‌ఛారిమజ జాయింట్ కలెక్టర్, నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ, మాజీ మేయర్ అబ్దుల్ అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

తోటపల్లిగూడూరు :పేదల కోసం పరితపించే ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో ఒక్క చంద్రబాబు నా యుడు మాత్రమేనని ఎంఎల్‌ఎ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం తోటపల్లిగూడూరు మండ లం, కొత్తపాలెం, చింతోపు, మల్లికార్జునపురం, ఇసుక పాలెం, తోటపల్లి గూడూ రు తదితర గ్రామాలలో లబ్ధి దారులకు సోమిరెడ్డి ఎన్టిఆ ర్ భరోసా పింఛన్ల పంపిణీ చేశారు.మం డల పార్టీ అ ధ్యక్షులు సన్నారెడ్డి సు రేష్ రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొ మ్మి సురేంద్ర, ముత్యాలు శ్రీనివాసు లు, ఇంగిలేల వెంకట చైతన్య కు మార్, మన్నెం జితేంద్ర గౌడ్, గంగప ట్నం సుధీర్ బాబు, గోపిరెడ్డి వెంకటేశ్వర్లు, చుక్కపల్లి మల్లికార్జున్ నా యుడు, మద్దిన అశోక్ ఉన్నారు.

లింగసముద్రం :పింఛన్ పొందుతున్న ప్రతి లబ్ధిదారుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఐదేళ్లపాటు గుర్తుపెట్టుకోవాలని ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు చెప్పారు. గురువారం మండల కేంద్రమైన లింగసముద్రం గ్రామంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పలువురు పెన్షన్ దారులు ఇంటికి వెళ్లి స్వయంగా పెన్షన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షన్ దారులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఒకటో తారీఖునే నేరుగా ఇంటి వద్దకే సిబ్బంది వెళ్లి పెన్షన్ ఇచ్చే విధంగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. పలువురు ఎమ్మెల్యేకి అర్జీలు అందజేశారు. త్వరలోనే అన్ని శాఖల అధికారులతో మండల కేంద్రంలో రివ్యూ సమావేశం ఉంటుందని ఆ సమయంలో అర్జీలపై అధికారులతో చర్చించి పరిష్కారం చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. తహశీల్దార్ టీ ప్రసాద్, ఎంపిడిఒ కట్టా శ్రీనివాసులు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేముల గోపాలరావు, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ నాయబ్ రసూల్,మండల తెలుగు యువత అధ్యక్షులు అడపా రంగయ్య,గ్రామా టీడీపీ అధ్యక్షులు గాలంకి ప్రసాద్, టిడిపి నాయకులు బింకం శేషయ్య, పూరిమిట్ల బాల కోటయ్య,నీలం బ్రహ్మారెడ్డి,అర్థాకుల బాబు, అర్థాకుల చిన్న సత్యం, ఉప్పత్తి బాబురెడ్డి,గనకనపల్లి బాల నారాయణ,కిలారి రమణయ్య,బొజ్జ శ్రీనివాసులు ,బచ్చు మాల్యాద్రి, చెంబేటి రమేష్, ఆవుల మహేష్ ఉన్నారు.

వలేటివారిపాలెం :మండలం పోకూరులో ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం కోలాహలంగా జరిగింది. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందజేసిన ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావ మండలంలోని పోకూరు ఎస్‌సి కాలనీలో, ఇంటూరి నాగేశ్వరరావు పింఛన్లు అందించడంతోపాటు స్థానికుల కష్టసుఖాలు తెలుసుకున్నారు. మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, దామా మల్లేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు ముళ్ళమూడి మాల్యాద్రి, గాలంకి ప్రసాద్, జనసేన నాయకులు కొణిదల శ్రీనివాసులు, నాయకులు ఘట్టమనేని లక్ష్మీనరసింహం, సోమినేని తిరుమలరావు, నల్లమోతు రవీంద్ర, గురజాల బెంజిమెన్, నాగభూషణం, ఎండ్లూరి దానియేల్, పర్రె రామారావు, సోమినేని వెంకటరావు, ఘట్టమనేని వీరమ్మ, బొల్లినేని నరసింహం ఉన్నారు.



లింగసముద్రంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎంఎల్‌ఎ ఇంటూరి

కందుకూరులో..

కందుకూరు : పట్టణంలోని 9వ వార్డు ఆది ఆంధ్ర కాలనీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు గురువారం చేశారు. లబ్ధిదారుల ఇళ్లకు ఎంఎల్‌ఎ నాగేశ్వరరావు స్వయంగా వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. ఎన్నికలకు ముందు తాము హామీ ఇచ్చినట్లుగానే పింఛన్ మొత్తాన్ని పెంచి ఇస్తున్నామని లబ్ధిదారులకు వివరించారు.. కందుకూరు అర్బన్ పరిధిలో 6,240 మందికి ఈరోజు పింఛన్లు పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. మున్సిపల్ కమిషనర్ కె.వి.కష్ణారెడ్డి, పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కందుకూరు పట్టణ మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, వార్డు అధ్యక్షుడు చేవూరి రమేష్, పార్టీ నాయకులు చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, అల్లం వెంకటేశ్వర్లు, వడ్డేళ్ల రవిచంద్ర, ఉచ్చులూరి సుబ్బారావు, మహర్షి శ్రీను, రాయపాటి శ్రీనివాసరావు, పులి నాగరాజు, నల్లూరి సుబ్బారావు రమేష్ ఉన్నారు.

వివి పాలెంలో..

మాట్లాడుతున్న నాయకులు

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

ప్రజాశక్తి-కావలి: స్వచ్ఛ భారత్ లో భాగంగా కావలి ప్రధాన తపాలా కార్యాలయంలో పోస్టు మాస్టర్ కష్ణయ్య మొక్కలు నాటారు. వాతావరణ పరిరక్షణకు ప్రజలు మొక్కలు పెంచాలన్నారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా గురువారం కావలి పట్టణం ప్రధాన తపాలా కార్యాలయం లో కావలి ఏఎస్పీ ఆర్. నాగమల్లేశ్వర రావు,ఆత్మకూరు ఏఎస్పీ శ్రీ డి. అహ్మద్ హుస్సేన్, ఉదయగిరి ఇన్‌స్పెక్టర్ శ్రీ వి. సాయి కృష్ణ రెడ్డితో కలిసి మొక్కలు నాటారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ సకాలంలో వర్షాలు పడేందుకు చెట్లు దోహదపడతాయన్నారు. స్వచ్ఛమైన గాలి అందుతుం దన్నారు. ప్రతి ఒక్కరూ విధిగా ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలన్నారు.కార్యక్రమంలో డిపిఎమ్ ఎమ్.జి.కె.సాయి, సీనియర్ పిఏ జి.వి.హెచ్. పి.మురళీధర్, పిఏ టి.రవి కుమార్ ,తపాలా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

100 అడుగుల జాతీయ జెండాతో కావలికి ప్రత్యేక గుర్తింపు..

ప్రజాశక్తి- కావలి: 100 అడుగుల జాతీయ జెండాతో, మహనీయుల చిత్రపటాలతో కావలికి ప్రత్యేక గుర్తింపు రానుందని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు.ప్రతి ఒక్కరిలో జాతీయభావం పెంపొందేలా కావలి పట్ట ణంలోని ఎంఎం బేకరీ సెంటర్ లో అన్న క్యాంటీన్ ఎదురుగా నిర్మాణం చేపడుతున్న 100 అడుగుల జాతీయ పతాకంకు సంబందించిన పనులను కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి గురువారం పరిశీలించారు. కావలి పట్టణానికి ఒక ఐకానిక్ ఉండేలా ఎమ్మెల్యే సొంత నిధులతో, స్వీయ పర్యవేక్షణ లో ఈ కార్యక్రమం చేపడుతు న్నారు. పనులు చేపడుతున్న కాంట్రాక్టర్ కు తగు సూచనలు చేశారు.డిజైన్ ప్రకారం త్వరిత గతిన పనులు చేపట్టి ఆగష్టు 15న ప్రారంభం అయ్యేలా చూడాలని తెలిపారు. కార్యక్రమంలో కావలి నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయులు

యాజమాన్య కమిటీలు పాఠశాల అభివృద్ధికి ప్రయోజనం

ప్రజాశక్తి-నెల్లూరు: స్థానిక నగర పాలక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం. భాస్కర్ రావు తమ పాఠశాల యాజమాన్య కమిటీ నోటిఫికేషన్ ను విడుదల చేశారు. మధ్యాహ్నం 2 గంటలకు ఓటరు జాబితాను ప్రకటించి నోటీసు బోర్డులో ఉంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5 వ తేదీ ఉదయం నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఓటర్ల జాబితా పై అభ్యంతరాలు స్వీకరించి వాటిని పరిష్కరించి మధ్యాహ్నం 3 గంటలకు ఓటర్ల తుది జాబితాను సిద్ధం చేసి నోటీసు బోర్డులో ప్రదర్శిస్తామన్నారు. 8న పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు నిర్వహించి మధ్యాహ్నం చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నుకుంటారు. అనంతరం వారి చేత ప్రమాణ స్వీకారం చేయించి మొదటి సమావేశం నిర్వహిస్తామన్నారు. ఈ పాఠశాల యాజమాన్య కమిటీ పాఠశాల అభివృద్ధికి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎంఆర్‌పిఎస్ నాయకుల సంబరాలు

ప్రజాశక్తి-కావలి: రిజర్వేషన్లపై సుప్రీం కోర్టు తీర్పు పై కావలిలో ఎం ఆర్ పి ఎస్ శ్రేణులు గురువారం సంబరాలు చేసుకున్నారు. 30 సంవత్సరాల ఉద్యమ ఫలితం ఎందరో ప్రాణ త్యాగాల ఫలితం నేడు సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పును వెలువరించింది. ఎస్సి రిజర్వేషన్లను ఏబీసీడీలుగా వర్గీకరించి,ప్రతి ఒక్క ఎస్సీ కులానికి చెందిన వారికి రిజర్వేషన్ల ఫలాలు కడవారికి కూడా అందాలని సంకల్పంతో ఎంఆర్పిఎస్ నాయకుడు మందకష్ణ మాదిగ నాయకత్వంలో నేడు సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణను సమర్థిస్తూ తీర్పు ఇచ్చిందన్నారు. పట్టణంలోని మెయిన్ రోడ్డు నందుగల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి,బాణాసంచా పేలుచుకుంటూ, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్దకు వచ్చి పూలమాలలు వేసి, కేకులు కట్ చేసి, సంబరాలను జరుపు కున్నారు.ఈఆనంద సమయంలో నాయకులు ప్రసంగిస్తూ, భావోద్వేగాలకు గురై, వారి వారి అనుభవాలను నెమరు వేసుకున్నారు.కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు ఎంఇఎఫ్ . శ్రీనివాసులు, జాతీయ ఉపాధ్యక్షు లుఎం.ఈ.ఎఫ్., మంద వెంకటేశ్వర్లు, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

పాఠశాలను సందర్శించిన ఉప విద్యాశాఖాధికారి

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని నందవరం ఆదర్శ పాఠశాలను ఆత్మకూరు డివిజన్ ఉప విద్యాశాఖాధికారి గోపాల్ సందర్శించారు. ఆయన పాఠశాలలోని పలు రికార్డులు పరిశీలించారు.తరగతి గదిలో విద్యార్థులతో మమేకమై విద్యాబోధన గురించి ఆరాతీ శారు.ఉపాధ్యాయులకు తగు సలహాలు ఇచ్చారు.బాలికల హాస్టల్ ను పరిశీలించి ప్రిన్సిపాల్,వార్డెన్ లకు తగు సూచనలు చేశారు.మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.పాఠశాల సందర్శనపై సంతప్తి వ్యక్తం చేస్తూ,ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు,ఇతర సిబ్బంది పనితీరును అభినందించారు.అనంతరం మర్రిపాడు మండల విద్యాశాఖ కార్యాలయాన్ని సందర్శించి మండల విద్యాశాఖాధికారి-2 ధనలక్ష్మి తో మండలంలోని విద్యా కార్యక్రమాలపై సమీక్షించారు.ఈ కార్యక్రమంలో నందవరం ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ,పాఠశాల ఉపాధ్యాయులు,ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

గిరిజనులకు శ్మశాన స్థలం కేటాయించండి

ప్రజాశక్తి-అనంతసాగరం: మండలంలోని గిరిజనులకు శ్మశాన స్థలం కేటాయించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి డిప్యూటీ తహశీల్దార్ గిరీష్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి అన్వర్ బాషా మాట్లాడుతూ అనంతసాగరం గ్రామంలో అనేక సంవత్సరాల నుండి గిరిజన కాలనీ వున్నది. ఈ కాలనిలో సుమారు దాదాపు 80 కుటుంబాల వారు నివసిస్తూ ఉన్నారు.అనేక సంవత్సరాల నుండి గిరిజన కాలనీ లో ఎవరైనా మరణిస్తే వారు కాలానికి దగ్గరగా ఉన్న అడవి ప్రాంతంలో ఖననం చేసేవారు.ప్రస్తుతం అటవి శాఖ వారు వారి ప్రాంతంలో మృతదేహాలను ఖననం చేయొద్దని చెప్పడంతో దిక్కు తోచని పరిస్థితిలో గిరిజనులు ఉన్నారు. తహశీల్దార్ స్పందించి వారికి శ్మశాన స్థలం కేటాయించాలని కోరారు.గిరిజన కాలనీ అభివృద్ధికి నోచుకోలేదన్నారు.మంచి నీటి సౌకర్యం,కరెంటు, సిమెంట్ రోడ్లు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు మంగల పుల్లయ్య,సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు ఉప్పలపాడు మస్తాన్, శాఖ కార్యదర్శి నాగులేటి వెంకటేష్, గిరిజన కాలనీవాసులు పాల్గొన్నారు.

పలుచోట్ల పింఛన్ల పంపిణీ

కోవూరులో పింఛన్ అందజేస్తున్న దృశ్యం

సంగంలో పింఛన్ అందజేస్తున్న దృశ్యం

ఆత్మకూరులో పింఛన్ అందజేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-కోవూరు

కోవూరు నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సూచనలతో కోవూరు గ్రామపంచాయతీ పరిధిలోని బూత్ నెంబర్ 135 లో సచివాలయం అధికారి కుసుమలతతో కలిసి దొమ్మర పాలెం, సాయిబాబా మందిరం వీధిలో పెన్షన్లను ప్రజలకు అందించడం జరిగింది. కార్యక్రమంలో బూత్ కన్వీనర్ నాటకరాణి వెంకట్, సెక్షన్ ఇన్‌ఛార్జిలు మన్నేపల్లి బాబు, మన్నేపల్లి రాజేష్, మన్నేపల్లి శంకర్, మన్నేపల్లి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సంగం

మండలంలోని తరుణవాయి,వుడ్ హౌస్ పేట గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొమ్మి లక్ష్మయ్య నాయుడు పింఛన్ల పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్నారు. లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి స్థానిక నాయకులతో కలిసి ఆయన పింఛన్లు పంపిణీ చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వారికి వివరించారు. లబ్ధిదారులకు 4 వేల రూపాయల పింఛన్లు పంపిణీ చేస్తున్నారన్నారు.కార్యక్రమం లో టీడీపీ మండల అధ్యక్షులు గుండ్లపల్లి శ్రీనివాసులు యాదవ్, టీడీపి నాయకులు గునుపూడి గిరి బాబు,రాజేష్ నాయుడు,శ్రీహరి నాయుడు, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి

మండలంలోని కొండాయపాలెం ,గానుగపెంట పల్లి ,వెంకట్రావు పల్లి గ్రామాలలో పెన్షన్ ల పంపిణి కార్యక్రమములో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకట రెడ్డి పాల్గొని పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు పెన్షన్ల పంపిణీలో పాల్గొనడం జరిగిందన్నారు. పెన్షన్ దారుల ఆనందం చూస్తుంటే సంతోషం గా ఉందన్నారు.కార్యక్రమం లో ఎంపీడీఓ ఈశ్వరమ్మ , గానుగపెంట ఓబుల్ రెడ్డి , నారాయణరెడ్డి, సర్పంచ్ శ్రీరాములు వరలక్ష్మి , శ్రీనివాసులు రెడ్డి, శ్రీహరి మాధవ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నాగూర్ భీ పాల్గొన్నారు.

– ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్ : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సామాజిక పింఛన్లు అందుకుంటున్న ప్రతి ఒక్కరిని ఆదుకునేందుకు ఎన్నికల్లో ఇచ్చిన హామి మేరకు పింఛను నగదు పెంచి అందచేస్తూ వారికి ఆర్థిక తోడ్పాటును అందిస్తున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు. గురువారం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో అధికారులతో కలసి పింఛను పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. మున్సిపల్ పరిధిలోని9వ వార్డులో పట్టణ టీడీపీ అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, 10వ వార్డులో సీనియర్ నాయకులు చల్లా రవికుమార్ నాయకులు, 17వ వార్డులో వైస్ చైర్మన్ షేక్ సర్దార్, కార్యకర్తలతో కలసి పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి

నియోజకవర్గ శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆదేశాలతో కూటమి నాయకులు పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. గురువారం రెండో విడత పెన్షన్ పంపిణీలో ఉమ్మడి నాయకులు స్వచ్ఛందంగా పాల్గొని పెన్షన్ దారులకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందిస్తున్న 4వేలు 6వేల పెన్షన్ ను అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేశారు. అన్ని రకాల పెన్షన్ దారులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కు ఆనందం వ్యక్తం చేస్తూ చిరునవ్వులతో ధన్యవాదాలు తెలిపారు.

మెరుగైన పారిశుధ్యం కోసం కృషి

ప్రజాశక్తి-కోవూరు

మెరుగైన పారిశుధ్య నిర్వహణలో భాగంగా క్లీన్ కోవూరుఅనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. అభివృద్ధి విషయంలో కోవూరు నియోజకవర్గాన్ని రోల్ మోడల్ గా మారుస్తానన్నారు. కోవూరు నియోజకవర్గ పరిధిలో మురుగు కాలువలలో పూడికతీత

పనులకై 30 లక్షల రూపాయల సొంత నిధులతో ప్రొక్లైన్ ఏర్పాటు చేసి రాజకీయాలలో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. గురువారం కోవూరులోని మైథిలీ థియేటర్ సమీపంలోని బాపన కాలువలో పూడిక తీయించి క్లీన్ కోవూరు కార్యక్రమాన్ని ప్రారంభించారు.

నోటీసు

మహారాజశ్రీ చీరాల సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.1338/2023 లో I.A.1339/2023 లో OS. No: 53/2005

Between:

కుర్రా సుబ్బారావు (డైడ్) & ఇతరులు ..... వాదులు

V/s

మించాల వెంకమ్మ (డైడ్) & ఇతరులు ....ప్రతివాదులు

R26) మర్రి వెంకటేశ్వర్లు (D-10), S/o వెంకయ్య, వయసు 65 సం.లు, హిందూ, కరేడు గ్రామం,ఉలవపాడు మండలం, ప్రకాశం జిల్లా.
R27) మసనం నాగేశ్వరమ్మ (D-11), W/o కిష్టప్ప, వయసు 58 సం.లు, హిందూ, యాదవపాలెం, చీరాల.
R28) నూకసాని లీల, (D-12), W/O మాలకొండయ్య, వయసు 45 సం.లు, హిందూ, ముత్యాలపాడు,కావలి మండలం.
R29) మించాల ధనమ్మ, (D-13), W/O లేటు యానాది, వయసు 52 సం.లు, హిందూ, యాదవపాలెం, చీరాల.
R30) మించాల సాంబశివరావు, (D-14), S/o లేటు యానాది, వయసు 33 సం.లు,హిందూ, ING వైశ్యా బ్యాంక్ మాజీ ఉద్యోగి, 19వ వార్డు కౌన్సిలర్, యాదవపాలెం, చీరాల.
R33) చుక్కా సుబ్బులు, (D-17), W/o వెంకటేశ్వర్లు, వయసు 62 సం.లు, హిందూ, గంగమ్మ గుడి దగ్గర, యాదవపాలెం,చీరాల,
R34) పాకాల వెంకాయమ్మ, (D-18), D/o నాగయ్య, W/o సత్యనారాయణ, వయసు 66 సం.లు, హిందూ, గంగమ్మ గుడి దగ్గర, యాదవపాలెం, చీరాల,
R36) మించాల నాగేశ్వరరావు,(Died)(D-20), S/o కనకయ్య, వయసు 40 సం.లు, హిందూ, వ్యవసాయం, గంగమ్మ గుడి దగ్గర, యాదవపాలెం, చీరాల.
R37) కొమ్మూరి సత్యనారాయణ, (D-21), S/o రామమోహనరావు, వయసు 36 సం.లు, హిందూ, వ్యాపారం, శ్రీ శ్రీనివాస హౌసింగ్ కాలనీ, ఇంటి నెం:37, అక్కాయపాలెం పంచాయతీ, వేటపాలెం మండలం,
R38) వెలవల సుబ్బులు, (D-22), W/O మస్తాన్, వయసు 45 సం.లు, హిందూ, గంగమ్మ గుడి దగ్గర, యాదవపాలెం, చీరాల,
R39) పందరబోయిన దుర్గమ్మ, (Died)(D-23), W/o సుబ్బయ్య, వయసు 65 సం.లు, హిందూ, గంగమ్మ గుడి దగ్గర, యాదవపాలెం, చీరాల,
R40) గ్రంధి కాశీవిశ్వనాథం, (D-24), S/o లోకనాథం, వయసు 48సం.లు, హిందూ, షాప్ నెం:1037,MGC మార్కెట్, చీరాల,
R41) తోట వెంకాయమ్మ, (D-26), W/O భద్రయ్య, వయసు 46 సం.లు, హిందూ, పాతచీరాల.
R42) పాకాల నాగేశ్వరరావు, (D-27), S/o సత్యనారాయణ, వయసు 50 సం.లు, హిందూ, గంగమ్మ గుడి దగ్గర, యాదవపాలెం, చీరాల.
R43) కన్నెదారు ధనలక్ష్మి, (D-28), W/O కోటయ్య, వయసు 50 సం.లు, హిందూ, ఆంధ్రా బ్యాంక్ దగ్గర, చీరాల.
R44) దాసరి సత్యవతి, (D-29), W/O మాల్యాద్రి, C/O పాకాల శ్రీనివాసరావు, వయసు 45 సం.లు, హిందూ,యాదవపాలెం, చీరాల.
R45) పాకాల వెంకాయమ్మ (D-30), W/O లేటు కృష్ణారావు, వయసు 58 సం.లు, హిందూ, గోపాల్ నగర్, సంపత్ నగర్ కాలనీ దగ్గర, కొత్తపేట పంచాయతీ, వేటపాలెం మండలం.
R46) పాకాల వెంకటేశ్వర్లు (D-31), S/o కృష్ణారావు, వయసు 40 సం.లు, హిందూ, గోపాల్ నగర్, సంపత్ నగర్ కాలనీ దగ్గర, కొత్తపేట పంచాయతీ,వేటపాలెం మండలం.
R47) పాకాల శ్రీనివాసరావు, (D-32), S/o కృష్ణారావు, వయసు 37 సం.లు, హిందూ, కనపర్తి, అమ్మనబ్రోలు మండలం, ప్రకాశం జిల్లా.
R48) పాకాల సాంబశివరావు, (D-33), S/o కృష్ణారావు, వయసు 35 సం.లు, హిందూ, గోపాల్ నగర్, సంపత్ నగర్ కాలనీ దగ్గర, కొత్తపేట పంచాయతీ,వేటపాలెం మండలం.
R49) పాకాల నాగేశ్వరరావు, (D-34), S/o కృష్ణారావు, వయసు 32 సం.లు, హిందూ, గోపాల్ నగర్, సంపత్ నగర్ కాలనీ దగ్గర, కొత్తపేట పంచాయతీ, వేటపాలెం మండలం.
R50) బంకా సామ్రాజ్యం, (D-35), W/O రవికుమార్, వయసు 28 సం.లు, హిందూ, గంగమ్మ గుడి దగ్గర, యాదవపాలెం, చీరాల.
R51) పాకాల సుబ్బులు, (D-36),W/o వెంకటేశ్వర్లు, వయసు 60 సం.లు, హిందూ, గంగమ్మ గుడిదగ్గర, యాదవపాలెం, చీరాల.
R52) పాకాల వెంకటేశ్వర్లు, (D-37), S/o అక్కయ్య, వయసు 65 సం.లు, హిందూ,గంజిపాలెం, చీరాల.
R53) మించాల సీతా మహాలక్ష్మి, (D-38), W/O లేటు ముసలయ్య @ యల్లమంద, వయసు 40 సం.లు, హిందూ, గృహిణి, యాదవపాలెం, చీరాల.
R54) మించాల సత్యనారాయణ, (D-39), S/o లేటు ముసలయ్య @ యల్లమంద, వయసు 21 సం.లు, హిందూ, యాదవపాలెం, చీరాల.
R55) మించాల కిషోర్, (D-40), S/o లేటు ముసలయ్య @ యల్లమంద, వయసు 19సం.లు, హిందూ, యాదవపాలెం, చీరాల.
R56) మించాల ఝాన్సి, (D-41), D/o లేటు ముసలయ్య @ యల్లమంద, హిందూ, యాదవపాలెం, చీరాల.
R61) జాజుల కుమారి, (D-46), W/o వెంకటేశ్వర్లు, వయసు 30 సం.లు, హిందూ, గంగమ్మ గుడి దగ్గర, యాదవపాలెం, చీరాల.
R64) చుక్కా కోటేశ్వరమ్మ, (D-49), W/O గంగయ్య, వయసు 24 సం.లు, హిందూ, గృహిణి, గంగమ్మ గుడి దగ్గర, యాదవపాలెం, చీరాల.
R66) మించాల తిరుపతమ్మ, (D-51), D/o లేట్ యల్లమంద, వయసు 20 సం.లు, హిందూ, గంగమ్మ గుడి దగ్గర, యాదవపాలెం, చీరాల.
R68) వల్లు కోటమ్మ (D-53),W/O కృష్ణారావు, వయసు 36 సం.లు, హిందూ, శ్రీనివాస థియేటర్ఎదురు, బాపట్ల,గుంటూరుజిల్లా.
R71) కొమ్మనబోయిన వెంకాయమ్మ, (D-56), W/o శ్రీను, వయసు 34 సం.లు, హిందూ, అనుమల్లిపేట, వేటపాలెం మండలం.
R72) జాజుల ఉమ, (D-57), W/O లేటు శ్రీను, వయసు 44 సం.లు, హిందూ, గంగమ్మ గుడి దగ్గర, యాదవపాలెం, చీరాల.
R73) కొత్తగొర్ల లక్ష్మి, (D-58), W/o వెంకటరావు, వయసు 42 సం.లు, హిందూ,యాదవ బజార్, పందిళ్లపల్లి, వేటపాలెం మండలం.
R74) కొత్తగొర్ల రమ, (D-59), W/o వెంకటరావు, వయసు 41 సం.లు, హిందూ, గంగమ్మగుడి దగ్గర, యాదవపాలెం, చీరాల.
R75) పులి విజయ, (D-60), W/o వెంకటరావు, వయసు 40 సం.లు, హిందూ, పాతచీరాల.
R76) చుక్కా ఆంజనేయులు, (D-61), S/o వెంకటేశ్వర్లు @ చిన్న, వయసు 36 సం.లు, హిందూ, శివాలయందగ్గర, యాదవపాలెం, చీరాల.
R77) చుక్కా కృష్ణ, (D-62), S/o వెంకటేశ్వర్లు @ చిన్న, వయసు 34సం.లు, హిందూ, శివాలయందగ్గర,యాదవపాలెం, చీరాల.
R78) పులి మాధవి, (D-63), W/o కోటేశ్వరరావు 32 సంవత్సరాలు, హిందూ, అక్కాయపాలెం, వేటపాలెం మండలం.
R79) గొర్ల భూలక్ష్మి, (D-64), W/o శివయ్య, వయసు 30 సం.లు, హిందూ,శివాలయం దగ్గర, యాదవపాలెం, చీరాల.
R80) నక్కల కోటేశ్వరమ్మ (D-65), W/o సుబ్బారావు, వయసు 26 సం.లు, హిందూ, యాదవ బజార్, కారంచేడు గ్రామం & మండలం.
R81) గద్దం తిరుపతమ్మ, (D-66), W/O సురేష్, వయసు 24 సం.లు, హిందూ, కీర్తివారిపాలెం, చీరాల మండలం.
R82) చుక్కా నాగరాజు, (D-67), S/o లేటు వెంకటేశ్వర్లు @ చిన్న, వయసు 22 సం.లు, హిందూ, శివాలయందగ్గర, యాదవపాలెం, చీరాల.
R89) మించాల పృథ్వీ రాజేష్, (D-75), S/o లేటు సాంబశివరావు, వయసు 24 సం.లు, హిందూ, గంగమ్మగుడి దగ్గర, యాదవపాలెం, చీరాల.

పై నెంబరు గల దావానందు పిటిషనరు అయినటువంటి బత్తుల ఆదిలక్ష్మి **(D25)** గారు IA.1338/2023, IA.1339/2023 అను పిటిషన్లను తన తరుపున దస్తావేజులను స్వీకరించవలసినదిగా మరియు తనను సాక్షిగా విచారించవలసినదిగా దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్లపై పై ఉదహరించిన ప్రతివాదులైనటువంటి అందరికీ నోటీసులు జారీ చేయవలసినదిగా శ్రీయుత కోర్టువారు ఉత్తర్వులు జారీ చేసియున్నారు. అందు నిమిత్తమై శ్రీ కోర్టువారు నోటీసు నిమిత్తమై ది21-08-2024కు వాయిదా వేసియున్నారు. సదరు తేదీన మీరు స్వయముగా గాని లేదా న్యాయవాది ద్వారాగాని శ్రీ కోర్టువారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకోవలసినది. లేని ఎడల పై పిటిషన్లను, మీ పరోక్షమందు తీర్మానించబడునని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

// కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం //

వాయిదా తేదీ: 21-08-2024

పిటిషనరు మరియు 25వ ప్రతివాది తరపున న్యాయవాది
టి.శ్రీకాంత్, అడ్వకేట్, చీరాల.

కాలనీల్లో ఇళ్లు నిర్మిస్తాం

ప్రజాశక్తి-బిట్రగుంట

గిరిజన కాలనీలో ప్రభుత్వ కాలనీ ఇళ్లు నిర్మిస్తామని కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి పేర్కొన్నారు. గురువారం పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా బోగోలు మండలంలోని విశ్వనాథరావుపేట గిరిజన కాలనీ, ఇబ్రహీంపేట, అల్లి మడుగు పంచాయతీలలో వృద్ధులకు పింఛను అందజేశారు. గిరిజన కాలనీలో ఉన్న శిథిల వ్యవస్థలో ఉన్న వాటర్ ట్యాంక్, ఇందిర కాలనీలో శిథిల వ్యవస్థలో పాత బాలికల హాస్టల్ ,గిరిజన కాలనీ గృహాలపై ప్రజలు ఎమ్మెల్యే కు తెలపడంతో సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కావ్య కష్ణారెడ్డి మాట్లాడుతూ విశ్వనాథరావుపేట పంచాయతీ గిరిజన కాలనీ ఇల్లులు శిథిల వ్యవస్థలో ఉన్నాయని, వాటిని శిథిలం చేసి నూతనంగా నిర్మించేందుకు ప్రభుత్వ కాలనీలు ఏర్పాటు చేసి, ఒక్కొక్క ఇంటి నిర్మాణానికి ముందుగా వారికి ఖర్చులకు 5000 రూపాయలు సొంత నిధులు మంజూరు చేస్తున్నామని తెలిపారు. విశ్వనాథరావుపేట పంచాయితీ దాహార్తి తీర్చే వాటర్ ట్యాంక్ నిర్మాణానికి సంబంధిత అధికారులతో మాట్లాడి నూతన ట్యాంక్ నిర్మించేందుకు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు, కార్యదర్శి ఎల్ సుధీర్ బాబు, జిల్లా వాణిజ్య విభాగ కార్యదర్శి లక్కాకుల మాధవరావు, సీనియర్ నాయకులు కె ,తిరుమలేష్, రఘు రామ్ నాయుడు, చిలకపాటి వెంకటేశ్వర్లు, ఎల్, కిషోర్, దన్యాసి శ్రీధర్, రఫీ, అహ్మద్ భాషా, సుధీర్, గోపిశెట్టి శ్రీ హరి బాబు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-కావలి.

కావలి పట్టణం 19వ వార్డులోని అంగన్వాడీ కేంద్రాన్ని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు.సిబ్బంది ఆలస్యంగా రావడంపై ఆరా తీశారు. 40 మంది పిల్లలకు నలుగురు మాత్రమే ఉండటం, సిబ్బంది లేకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు.. పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని, సమయానికి ఆహారం అందించాలని తెలిపారు.

వైఎస్ జగన్‌ను కలిసిన 'మేకపాటి'

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని గురువారం ఆత్మకూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి, ఉదయగిరి నియోజకవర్గ వైఎస్సార్సీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి, ఆయన కుమారుడు మేకపాటి అభినవ్ రెడ్డిలు తాడేపల్లిలోని వైఎస్సార్సీపీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డితో రాబోయే రోజుల్లో తమ నియోజకవర్గాల పరిధిలో చేపట్టబోయే కార్యక్రమాల గురించి, పార్టీ విషయాల గురించి చర్చించారు. రానున్న రోజుల్లో వైఎస్సార్సీపీ మరింత బలోపేతం చేసేందుకు శక్తివంచన లేకుండా కషి చేస్తామని, ఏ కార్యకర్త అధైర్యపడకుండా తీసుకుంటున్న చర్యల గురించి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి తెలియజేశారు.

నేడు ఆత్మకూరులో మంత్రి 'ఆనం' పర్యటన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

రాష్ట్ర దేవాదాయ, ధర్మదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి శుక్రవారం ఆత్మకూ రులో పర్యటించనున్నారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్, ఇంజినీరింగ్ అధికారులతో మంచినీటి సరఫరాపై సమీక్ష నిర్వహించనున్నారు. అనంతరం తాగునీటి సమస్య ఉన్న నివాసిత ప్రాంతాల్లో మంత్రి పర్యటిస్తారు. మధ్యాహ్నం 12 గంటలకు ఆత్మకూరు తహశీల్దారు కార్యాలయ నూతన భవనం, ఆర్ అండ్ బి అతిథి గృహం పనుల పురోగతి, నూతన బిసి బాలికల వసతి గృహం ఏర్పాటుపై ఆత్మకూరు రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో సంబంధిత అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహిస్తారు.

ఘనంగా పీర్ల ఉత్సవం

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని విరువూరు లో పీర్ల పండగ ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా బుధవారం రాత్రి చిన్న సరిగెత్తు ప్రారంభమై పీర్లను ప్రత్యేకంగా అలకరించారు.గురువారం సాయంత్రం పీర్లు ఊరేగింపు చేశారు.రేపు అగ్నిగుండం, ఎల్లుండు జాలాదిస్నానం వంటి కార్యక్రమాల తో ముగుస్తుందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో పోలీస్ లు హెచ్చరికలు జారీ చేశారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా గ్రామ పెద్దలు చర్యలు తీసుకోవాలని ఉదయగిరి రూరల్ సిఐ గిరిబాబు,ఎస్సై తిరపతయ్య గ్రామస్తులకు సూచించారు.

ఏపీటీఎఫ్ జిల్లా మహాసభలను విజయవంతం చేయండి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ స్థాపించి 80 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నెల్లూరు టౌన్ హాల్లో ఆగస్టు 10వ తేదీన నిర్వహించే విద్యా వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ఆర్ వెంకటేశ్వర్లురెడ్డి కోరారు. గురువారం ఆత్మకూరు మండలంలోని కరటంపాడు, మహిమలూరు, అప్పారావుపాళెం, బట్టేపాడు, మురగళ్ల పాఠశాలల్లోని ఉపాధ్యాయులను కలసి కరపత్రాలను అందించి జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సురేంద్రరెడ్డి, జిల్లా ఎన్నికల కమిటి సభ్యులు సీహెచ్ మల్లికార్జునరెడ్డి, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు ఎం వెంకటేశ్వర్లు, షేక్ సాధిక్, బండారు వెంకటేశ్వర్లు, అల్లంపాటి వెంకటేశ్వర్లు, వెంగయ్య, సుధాకర్, రమేష్, వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విట్స్ లో కన్స్యూమర్స్ అవుట్ రీచ్ ప్రోగ్రామ్

ప్రజాశక్తి-కావలి: విట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఐ.క్యు.ఎ.సి, ఇ.సి.ఇ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో గురువారం "కంజ్యూమర్ అవుట్రీచ్, ప్రోగ్రామ్"నిర్వహించడ మైనది. ఈ అవగాహన సదస్సుకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శేషయ్య మాట్లాడుతూ ఈ సదస్సు విద్యార్థులకు సైబర్ నేరాలు, నివారణపై అవగాహన కల్పిస్తుందని తెలియజేశారు.ట్రాయ్ హైద్రాబాద్ నుంచి ముఖ్య అతిథిగా అడ్వైజర్ ప్రవీణ్ కుమార్ ,సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ భిక్షమ్ పాల్గొని ప్రసంగించారు. ఇ.సి.ఇ విభాగాధిపతి డాక్టర్ స్రవంతి ప్రసంగిస్తూ ప్రపంచాన్ని కుగ్రామంగా మార్చటంలో కమ్యూనికేషన్ వ్యవస్థ ముఖ్య భూమికను తెలియజేస్తూ, టెలికాం డిపార్టుమెంటు డైరెక్టర్ అరవింద్ , ఐ.టి.ఎస్ అడ్వైసర్ రాజు ఆర్.బి. ఐ డిప్యూటీ జనరల్ మేనేజర్ వికాస్ జైశ్వాల్ "డిజిటల్ ఫ్రాడ్స్- సైబర్ నేరాలు" అంశం పై విద్యార్థులకు సంపూర్ణ అవగాహన కల్పించారు. నేరాల నిరోధనకు చట్టపరమైన విషయాలను తెలియజేశారు.ఈ సదస్సులో విట్స్ కళాశాల చైర్మన్ దొడ్ల విద్యాధర్ కుమార్ రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ డా.ప్రత్యూష రెడ్డి, అకడమిక్ ఇన్చార్జి డాక్టర్ లిఖిత్ రెడ్డిలు పాల్గొని వక్తలను సన్మానించారు. కార్యక్రమంలో విద్యార్థులు, సంబంధిత కళాశాల ఉద్యోగులు, తదితరులు పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

PRAKASAM ENGINEERING COLLEGE
AUTONOMOUS
Approved by AICTE::Affiliated to JNTU Kakinada
KANDUKUR – 523105, SPSR NELLORE (Dt).
Ph. No.9121212048, 98488 36018, 70932 83999

EAMCET CODE **PKSK**

ADMISSION NOTIFICATION 2024-25
FOR 'B' CATEGORY SEATS

Applications are invited for admission into first year **B.Tech** in the following courses from eligible candidates under B-Category seats for the academic year 2024-25.

B.Tech / Course	ECE	CSE	CSE -AI	CSE-CS	EEE	Civil	ME
Intake	120	180	90	60	30	30	30
Category 'B'	36	54	27	18	9	9	9

Application forms and other details can be obtained from the college office on all working days from 9.00A.M to 5.00P.M and also can be downloaded from our website; www.prakasamec.com. The filled-in applications along with copies of relevant certificates and registration fee of Rs.1000/- should reach the college office by Reg.post or in person on or before 05.08.2024. Fee may be paid through DD drawn in favor of Principal, Prakasam Engineering College or by cash directly. Applications may also be submitted through the college website.

Secretary&Correspondent

తల్లిపాలు బిడ్డకు అమృతం

ఆత్మకూరు అర్బన్

తల్లి పాలు బిడ్డకు అమృతంతో సమానమని, ప్రతి తల్లి తమ బిడ్డకు తప్పకుండా తల్లిపాలను అందించాలని మహిమలూరు పీహెచ్ సీ వైద్యాధికారి డాక్టర్ దేవానంద్ అన్నారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గురువారం మండలంలోని బట్టేపాడు గ్రామంలో కార్యక్రమాన్ని నిర్వహించారు.